
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 28, ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 9


## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి :** వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా గురువారం సందర్శించారు. గురువారం రోజు ఉదయం హసన్ పర్తి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలతో పాటు హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ సిపి సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతుల ఏర్పాట్ల పై సీపీ ఏసీపీలు, ఇన్స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.



గ్రామ పంచాయితి కార్యాలయం



# పగులు కోతుల బెడద
# రాత్రి దోమల బాధ



- తక్షణమే దోమల నివారణ చర్యలు చేపట్టాలి
- ఇలాంటి కార్యదర్శి మాకొద్దు గ్రామస్తుల డిమాండ్

**పర్వతగిరి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలో పగలు కోతులతో బాధపడుతున్నామని రాత్రి దోమలతో బాధపడుతున్నామని స్థానిక ప్రజలు తమ బాధలను వ్యక్తపరుస్తున్నారు. కళ్ళు మూసి కళ్ళు తెరిచేలోపే ఇంట్లో ఉన్న వాటి కంటికి కనబడ్డ వస్తువులను, తయారు చేసుకున్న భోజనాన్ని ఎత్తుకెళ్లడం, వ్యవసాయ క్షేత్రాల వద్ద పంటలను నాశనం చేస్తుంటే ఒకపక్క ఇబ్బంది పడుతున్నామని, ఇదే క్రమంలో ప్రశాంతంగా రాత్రి సమయంలో నిద్ర పోవాలంటే దోమలతో ఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు తమ గోడును వెల్లపుచ్చుకుంటున్నారు. పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు మాత్రం గ్రామపంచాయతీకి చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నాడని గ్రామాన్ని పట్టించుకోవడం లేదని స్థానికులు అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. చుట్టూ ఉన్న గ్రామస్తులకు ఆదర్శంగా ఉండవలసిన మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యదర్శి వచ్చిన నాటి నుండి అద్వాన్నంగా తయారయిందని గ్రామంలో ప్రతీ వీధి వీధి కి తిరగి పరిశీలించడం మానివేసి కేవలం క్రింది స్థాయి సిబ్బంది సూచన మేరకే విధులు నిర్వహిస్తూ నా జీతం నాకు వస్తే సరిపోతుంది కదా అనే ధోరణిలో పనిచేస్తున్నాడని తక్షణమే గ్రామపంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వివరాలు 2లో..

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..

- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..



2

## ములుగు జిల్లాలో 92.83 శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



2

## విద్యుత్ షాక్ గురై పాడి గేదె మృతి

**చిట్యాల ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై పాడి గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని చల్లగరిగ గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. బాధితురా లు తెలిపిన ప్రకారం చల్లగరిగ గ్రామంలోని ఇంచర్ల లక్ష్మికి చెందిన పాడి గేదె మేత కోసం గురువారం ఉదయం గ్రామ శివారులోని సామల శ్రీహరి చేను



వైపు వెళుతున్న తరుణంలో అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు గల ఎర్త్ వైరుకు తాకింది. ఎర్త్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెంది ంది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేదెకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

## స్థానిక సమరంలో కష్టపడి పని చేద్దాం..

**- ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుందాం**

**-బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ కమిటీ ఎన్నికల్లో చదువు అన్నారెడ్డి**



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసి..సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చదువు అన్నారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ..ప్రజల మద్దతును కూడా గడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయినప్పటికీ ఏ ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చిన దాఖలాలు లేవని ఆయన మండిపడ్డారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆశాడపు వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఓనపాకుల రాజమౌళి, గ్రామ యూత్ అధ్యక్షునిగా నక్క దేవేందర్, ఉపాధ్యక్షులుగా కురిమిండ్ల మహేష్, తాళ్లపల్లి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులి మల్లారెడ్డి, అంబరగొండ శ్రీనివాస్, నల్లభీం జగన్, మోరే కుమార్, ఓనపాకల చిన్నయ్య, ఓనపాకల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. 18

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలీంగ్

**- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్**



**మరిపెడ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** వరంగల్,నల్లగొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లాలా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 49వ బూత్ లో పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది.మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 90మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అందులో 64 మంది పురుష ఉపాధ్యాయులు, 26మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు.సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 99శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కాగా మధ్యాహ్నం తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్ పోలింగ్ బూత్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. మరిపెడలో ప్రిసైడింగ్ ఆఫీసర్ తొర్రుర్ డీటీ నర్సయ్య విధులు నిర్వహించగా, డీఎస్ఓ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో పోలింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. వారి వెంట మరిపెడ ఆర్ఐ శరత్ కుమార్ ఉన్నారు.

**మెడికల్ క్యాంప్ ఏర్పాటు..** మరిపెడ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సిరి, ఏఎన్ఎం ఝాన్సీ,ఆశ ఆరోగ్య కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. 6

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**-పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడంతో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు 94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. 25

## పిట్టల సుధాకర్ కుటుంబన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి , ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో గురువారంబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల సుధాకర్ తండ్రి పిట్టల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ



నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి సుధాకర్ ,వెంకటేశం, రంగు కుమార్ ,రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోళ్లకల్ శంభుని గుడిలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**-క్రీ, శే,శేషు నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామస్తులకు ఆటల పోటీలు..**

**-గెలుపొందిన వారికి ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు**



**పర్వతగిరి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలంలోని రోలకల్ గ్రామం శంభుని గుడి లో బుధవారం రాత్రి ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా క్రీ , శే,శేషు నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామస్తులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలలో మూడు గ్రామాలకు చెందిన యువతులు, మహిళలు అధిక సంఖ్యలో ఉత్సవంగా పాల్గొన్నారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన, ప్రథమ బహుమతులు.. మూడు దేవి, సంకినేని లలిత, మడ్డి అక్షయ, మూడు సుష్మిత, గాజుల హన్సిక, మూడు అఖిల, ద్వితీయ బహుమతిలు మడ్డి దీక్ష, మూడు అర్చన, బొమ్మెర అశ్విని, గుగులోత్ శాంతి, మడ్డి శారద, బానోత్ అనిల్ బహుమతులు క్రీ, శ ,నాగపూర్ సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్ మాట్లాడుతూ శంభుని గుడి లో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన మూడు గ్రామాల ప్రజలకు,గ్రామస్తులకు, యువతి, యువకులకు, సహకరించిన రోళ్లకల్ గ్రామ గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ కి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 1

## వైభవంగా శ్రీ ఆగస్టేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**- భారీగా తరలివచ్చిన భక్తులు**



**మరిపెడ, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గుట్టపైన శ్రీ ఆగస్టేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పలు గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు.మహాశివరాత్రి పర్వదినం రోజున ఆకాశ మార్గాన దివ్యమైన ప్రకాశం దర్శనం ఇచ్చే జ్యోతి స్వరూపుడు శివగలింగేశ్వ రుడు అని పూజారి ప్రసాద శర్మ కొనియాడారు. ఈ వివాహంలో పాల్గొన్న భక్తులకు మోక్షం కలుగుతుందన్నారు.ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను రావుల శ్రీనివాసరెడ్డి,తల్లాడ రజనీకాంత్ లక్ష్మి సౌజన్య నూతన వస్త్రాలను తీసుకొచ్చారు.వారి కుటుంబ సభ్యులు,అబ్బాయి పాలెం, మరిపెడ పుర ప్రముఖులుహాజరయ్యారు. 13

## వైద్య విద్యార్థితుడిని సన్మానించిన స్నేహితులు



**గణపురం ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో బుధవారం వైద్య విద్యార్థి వేముల చరణ్ తేజ ను నియర్ అండ్ డియర్ ఫ్యామిలీ ఫ్రెండ్స్ ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడైన వేముల స్వామి. రమ. కుమారుడు వేముల చరణ్ తేజ.2024 లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. కాగా నిజామాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్నాడు. పాత మిత్రులైన తోటి వైద్య బృందం కుటుంబ సమేతంగా హాజరై చరణ్ తేజ ను బోకే ఇచ్చి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఆర్ఎంపి పి.ఎం.పి మండల అధ్యక్షుడు నడిగోటి రాములు. జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారా యణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ జిల్లా కోశాధికారి దౌడు రమేష్ .జిల్లా ఉపాధ్యక్షులు దూలం కుమార్ గౌడ్. మండల కోశాధికారి ఎండి అజ్మత్. మండల ఉపాధ్యక్షులు ఒడపెల్లి భాస్కర్. కర్రు రఘు. సహాయ కార్యదర్శి ఐత శ్రీధర్. ధనంజయ. నగేష్. రాచర్ల రామకృష్ణ. కదారి మహేందర్. సంధ్య. తదితరులు పాల్గొన్నారు. 21

# హసన్ పర్తి 24వ బూత్ లో 95.79 శాతం ఓటింగ్

**- ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికలు**

**హసన్ పర్తి, ఫిబ్రవరి-27(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుని ఎన్నిక హసన్ పర్తి మండల వివరములు మొత్తం ఓటర్లు 784 పోలైన ఓట్లు 751 ఇందులో 486 పురుష ఉపాధ్యాయులు,265 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటింగ్ వేశారు 95.79% ఓటింగ్ జరిగినది. ఈ 24వ బూత్ లో ఎన్నికల సరళిని అభ్యర్థులు పులి సర్వోత్తమ్ రెడ్డి, పూల రవీందర్, అలుగుబెల్లి నరసింహారెడ్డి, సుందర్ రాజ్ తదితరులు హసన్ పర్తికి వచ్చి పరిశీలించారు. మరియు రాజకీయ నాయకులు మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, డా.విజయ చందర్ రెడ్డి తదితరులు ఓటింగ్ సరళిని సందర్శించిన వారిలో ఉన్నారు. 46



# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్ల ఆదేశానుసారం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 4 గంటల వరకు ఎలక్షన్ అధికారులు ప్రారంభించడం జరిగింది. మండలంలోని పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి జడ్.పి .హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఓటర్ అభ్యర్థులందరూ ఉదయం ఎనిమిది గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో పై అధికారుల ఆదేశానుసారం పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి పోలీసు వారి పర్యవేక్షణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎమ్మార్వో జగత్ సింగ్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషనర్ ఆదేశానుసారం కొనసాగించారు ఎటువంటి అల్లర్లు జరగకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగాయి పోలింగ్ కేంద్రాలకు కాజీపేట ఏసిపి మరియు ఆర్డీవో ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సజావుగా సాగాయి ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో జగత్ సింగ్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రం 491 మరియు రెండవ పోలింగ్ 267 నెంబర్ పోలింగ్ కేంద్రాలలో అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పట్టభద్రులు ఓటర్లు మొత్తం 930 ఓట్లు ఉండగా 751 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రెండో బూతులు ఉపాధ్యాయులు 29 మంది ఉండగా 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికలు సజావుగా జరిగాయని స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో జగత్ సింగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జగత్ సింగ్ ఎస్సై ప్రవీణ్ కుమార్. ప్రబోసనల్ ఆఫీసర్ గోవర్ధన్. కానిస్టేబుల్ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం వద్ద వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు చేసుకోవాలని, అవగాహన సదస్సు నిర్వహించారు. వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో గురువారం హెచ్ఐవి, ఎయిడ్స్, ఎస్టిఐ, టీబి పై కరపత్రాలతో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఎల్ డబ్ల్యూ ఎస్ లలిత ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందని 1. అలైంగిక సంబంధం, 2, అరక్షితమైన సూదులు చిరంజీవిల ద్వారా, 3,టెస్టు చేయని రక్తమార్పిడి ద్వారా,4,హెచ్ఐవి, ఎయిడ్స్ ఉన్న తల్లి ద్వారా బిడ్డకు వ్యాధి సంక్రమిస్తుందని అన్నారు. హెచ్ఐవి ,ఎయిడ్స్అనేది అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కొత్తకొండ డాక్టర్ మౌనిక పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ పై కళాజాత ప్రోగ్రాం లో వ్యాధి లక్షణాల పై పాటలు రూపంలో చెప్పడం జరిగింది. ఐ సి టి సి కౌన్సిలర్ కుమారస్వామి, సూపర్వైజర్ రాజయ్య, ఏఎన్ఎం అనిత, లింక్ వర్కర్స్ స్వప్న విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. 40

# చిన్నారి ఎస్మిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్.



**రాయపర్తి,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలోతన మిత్రుడు, క్రీఎఎ శే ఎఎ నారబోయిన మధుసూదన్ కూతురు యస్విత సారి ఫంక్షన్ కు తన ఫౌండేషన్ ప్రతినిధులతో 5000 రూపాయలు ఆర్థిక సహాయంన్ని అందించిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ ఆర్థిక సహాయంన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, అశ్రఫ్ పాషా, ఎండీ యూసఫ్, దీకొండ సంతోష్, పాల్గొన్నారు. 4

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**నర్సంపేట ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల లో జరిగినటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నర్సంపేట పట్టణంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘ పక్షాన ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహవంతంగా ఎన్నికల పోలింగ్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడం సాంబయ్య, శీలం మల్లయ్య తెలిపారు. ఈ ఎన్నికలలో ఉపాధ్యాయ సంఘానికి ఉద్యోగులకు గత 54 సంవత్సరాలుగా అండగా ఉంటూ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల సాధన లక్ష్యంగా పనిచేస్తున్న సంఘం పిఆర్టియు టిఎస్ అని, ఉద్యోగ, ఉపాధ్యాయ ఓటర్లు కచ్చితంగా సపోర్ట్ చేసి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయానికి బాసటగా నిలుస్తారని రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు శాన ఉమామహేశ్వర్ అన్నారు. నర్సంపేట ప్రాంతానికి చెందినటువంటి ఉపాధ్యాయులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు , మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సాన ఉమామహేశ్వర్, గండి లింగయ్య, మోతే తిరుపతి రెడ్డి, గుడివాడ అశోక్, పాత శ్యాం ప్రసాద్, డి వీరన్న, ధరావత్ రవి, ఓదెల సురేందర్,నాడెం సంతోష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడం సాంబయ్య, శీలం మల్లయ్య పాల్గొన్నారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయు లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 26

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిసిపి రవీందర్.



**పరకాల, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పరకాల పట్టణ కేంద్రంలోని జూనియర్ కాలేజీ లో జరుగుచుండగా పోలింగ్ కేంద్రని పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వారికి సూచనలు చేశారు. ఆయనతో పాటు పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి, సీఐ క్రాంతి కుమార్, ఎస్ఐ రమేష్ బాబుల ఉన్నారు. 48

# చర్యలు తీసుకోవాలి



**చిట్యాలఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** చిట్యాల మండలం,నవాబు పేట, మొగుళ్ళపల్లి మండలం,బద్దంపల్లి గ్రామాల నడుమ చలివాగు పై బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు దాదాపు 10 కోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం నిర్మించిన చెక్ డ్యామ్ ను కొందరు హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు సంబంధిత ఇరిగేషన్ పోలీస్ అధికారులు ఈ దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో చిట్యాల మండల బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టా సురేష్ బాబు,మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకులు పంద్రాల వీరస్వామి, ఆరేపల్లి సమ్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జి కూస ప్రశాంత్ రెడ్డి, ఆలేటి సురేందర్ రెడ్డి, నరిగె అశోక్, మద్రి నరేష్,నవాబుపేట్ గ్రామ అధ్యక్షుడు సాధా రాజు,వలబోజు నరేష్,వేముల అశోక్,సంపంగి శ్రీను మరియు నవాబుపేట గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. 11

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

**- 92.63 శాతంగా పోలింగ్ నమోదు**



**మంగపేట,ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం మంగపేట మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మంగపేట జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 95 మంది టీచర్స్ ఓటర్లు ఉండగా అందులో 88 మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 95 మంది ఓటర్లలో 57 మంది పురుషులు, 31 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు మండలంలో 92.63 శాతంగా పోలింగ్ జరిగినట్లు ఎలక్షన్ అధికారులు తెలిపారు. మంగపేట మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికను ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్,డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు. మంగపేట ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో మంగపేట సినిల్,సిఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## పర్వతాల శివాలయంలో కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణం



**పర్వతగిరి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం లోని పర్వతాల శివాలయం దేవాలయంలో శివ పార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని పర్వతగిరి పర్వతాల మధ్యలో శివాలయం లో కొలువుతీరి ఉన్న శివ పార్వతి ల కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి హర్ష వర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సమయంలో మంగళసూత్రాన్ని భక్తుల దర్శనార్థం ప్రదర్శించగా మంగళసూత్రాన్ని కన్నులారా వీక్షించిన భక్తులు జన్మ ధన్యమైంది. హర హర మహాదేవ శంభో శంకర నినాదాలతో పర్వతాల శివాలయం ప్రతిధ్వనించింది. కళ్యాణ మహోత్సవంలో ఆలయ పర్యవేక్షణ కమిటీ దంపతులు చిదర వేణుగోపాల్ దంపతులు, చింతపట్ల మాలతీ సోమేశ్వర్ రావు, చింతకుంట్ల సోమేశ్వర్ రావు, మాడుగుల రాజు, ఆడెపు జనార్ధన్, కరిమిల్ల పద్మ దుర్గారావు, మూడు గోపాల్, పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ కుమార్ దంపతులు శివ పార్వతీలా కళ్యాణ మహోత్సవంలో పాలుగొని వేదపండితులతో కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవంలోప్రతిష్టాత్మకంగా నిర్మించిన పర్వతాల శివాలయ మహాశివరాత్రి ఉత్సవాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన సభ్యులందరికీ భక్తులకు ప్రతి ఒక్కరికి అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు. ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు సుమారుగా 30 వేల మంది భక్తులు మన పర్వతాల శివాలయాన్నిదర్శించుకున్నారు. ఇలాంటి సోషల్ మీడియాలో ఎలాంటి ప్రచారం లేకుండానే ఇంత మంది భక్తులు రావడం మన శివాలయం విశిష్టతను తెలుపుతుంది. మనమందరం కలిసి ఇదేవిధంగా ఐకమత్యంగా పనిచేసి మన గ్రామానికి మన మండలానికి సంబంధించిన వ్యక్తులందరికీ పర్వతాల శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిద్దాం పర్యవేక్షణ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. 32



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**మహాముత్తారం, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 496 లో 361 మందికి 304 మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 212 మహిళలు 92 పాల్గొన్నారు. ఉపాధ్యాయులు 26 మందికి గాను 25 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పురుషులు 20 మహిళలు 5 తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. పోలింగ్ సరళిని సీఐ నాగార్జున రావు ఎస్ఐ మహేందర్ కుమార్ పరిశీలించారు.

## గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ

**గణపురం ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాక తీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహ అన్న పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహ అన్న పూజ నిర్వహించడం ఆన వాయితీగా వస్తుంది.



గురువారం ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకు లు గంగాధర్ వినయ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకర్ లు మొదట రుద్రాభిషేకం మహ అన్న పూజ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. 20

## మార్పు కోసం తీర్పునిచ్చారు

**తొర్రూరు, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
మార్పు కోసం మంచి తీర్పునిచ్చారని, ఉపాధ్యాయ లోకం శ్రీపాల్ రెడ్డి వెంటే ఉందని పీఆర్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మద్దతుగా గురువారం పట్టణంలోని ఎస్ బీఐ ఎదుట పీఆర్ టీయూ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగిన తీరు, ఉపాధ్యాయులు స్పందించిన తీరు తదితర అంశాలపై సంఘ నాయకులు సమాచారం సేకరించారు. సంఘ నాయకులు పోలింగ్ సరళని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం మార్పును కోరుకుంటున్నారని, సమస్యలు పరిష్కరించే నాయకుడు రావాలనే భావన ఈ ఎన్నికల్లో కనిపించిందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా గత కొన్నాళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్న శ్రీపాల్ రెడ్డిని ఉపాధ్యాయులు విశ్వసించారన్నారు. ఆయన మండలిలో ఉంటే ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారన్నారు. కొద్దిమంది సంఘంలో పనిచేసి ...వ్యతిరేక శక్తులుగా మారారని, పార్టీలు, కులాల అండ తో కొందరు బరిలో ఉన్నప్పటికీ వారిని ఉపాధ్యాయ ఓటర్లు విశ్వసించ లేదన్నారు. సంఘం శరణం గచ్ఛామి అని పార్టీలకతీతంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ఎజెండాగా, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కులాలకు అతీతంగా శ్రీపాల్ రెడ్డి అభ్యర్థిత్వం కనిపించిందన్నారు. సమస్యల పరిష్కారంలో పీ ఆర్ టీ యూ ముందుందని, సంఘం తరఫున



అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారని ఈ ఎన్నికలతో స్పష్టమైనదన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు తోనే గెలవబోతున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జినుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న, రాయిపెల్లి యాకయ్య, భూసాని సోమయ్య, జిల్లా బాధ్యులు గునిగంటి శ్రీనివాస్, గుర్రం వెంకన్న, మోతే శ్రీనివాస్, కొత్తగట్టు కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, సారయ్య, రాజేశ్వర్ రెడ్డి, యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహణ

**పాలకుర్తి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా తల్లి బోనగిరి విజయలక్ష్మి జ్ఞాపకార్థం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ బోనగిరి విద్యాసాగర్ గురువారం మండల కేంద్రంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ పాల్గొని మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం ముఖ్యమని, మండలంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద కార్యక్రమం చేయడం చాలా అభినంద నీయమని అన్నారు. జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో వైశ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని, జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు చీదర జగదీష్, జిల్లా కార్యదర్శులు నంగునూరు రవీందర్, బి. కృష్ణమూర్తి, తమ్మి కృష్ణమూర్తి, మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు,



నంగు నూరు మధు, రామగిరి నాగరాజు, తమ్మి రాంబాబు ,మారం రవికుమార్, రాపాక సోమశేఖర్, పబ్బ సంతోష్, రాపాక రమేష్, రాపాక ఉదయ్ ,బోనగిరి భాస్కర్, గట్టు రవి, తమ్మి శ్రీనివాస్, బజ్జూరి రమణ, అల్లాడి వాసవి మరియుపాల్గొన్నారు.

## పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రావు

**పాలకుర్తి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
మహాశివరాత్రి సందర్భంగా శ్రీ చండికా సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామిని గురువారం దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంను తన జిల్లావైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు తనిఖీ నిర్వహించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ జాతరకు విచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని, క్యాంపులో అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నతశ్రేణి ఆస్పత్రిని సందర్శించారు ఒకేరోజు ముగ్గురు మహిళలు డెలివరీ చేసినందుకు సిబ్బందిని అభినందించి డెలివరీ అయిన మహిళల, శిశువుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిద్ధార్థ రెడ్డి డాక్టర్ ఉష, ప్రభాకర్, ఎహ్ఈఓ శ్రీనివాస రెడ్డి పి ఎహ్ ఎన్ లిల్లీ దుబేరా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపర్తి లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతము

**-ఎన్నికల అధికారి శ్రీనివాస్**

**రాయపర్తి ,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ 33వ పోలింగ్ స్టేషన్లో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 90.09 శాతం పోలింగ్ శాతం నమోదు కావడం జరిగిందని ఎన్నికల అధికారి ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ 33 నందు మొత్తం 66 ఓటర్లు ఉండగా 47 మంది పురుషులు 13 మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు దీని శాతం 90.09 గా ఉన్నదని తెలిపారు. పోలింగ్ స్టేషన్ను సందర్శించిన వారిలో వెస్ట్ జోన్ డిసిపి రాజా




మహేంద్ర నాయక్ ఎస్సై కొంగ శ్రవణ్ కుమార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి 24వ బూత్ లో 95.79 శాతం ఓటింగ్

**-ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికలు**



**హసన్ పర్తి, ఫిబ్రవరి-27 (ప్రజాజ్యోతి):**
ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుని ఎన్నిక హసన్ పర్తి మండల వివరములు మొత్తం ఓటర్లు 784 పోలైన ఓట్లు 751 ఇందులో 486 పురుష ఉపాధ్యాయులు, 265 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటింగ్ వేశారు 95.79% ఓటింగ్ జరిగినది. ఈ 24వ బూత్ లో ఎన్నికల సరళిని అభ్యర్థులు పులి సర్వోత్తమ్ రెడ్డి, పూల రవీందర్, అలుగుబెల్లి నరసింహారెడ్డి, సుందర్ రాజ్ తదితరులు హసన్ పర్తికి వచ్చి పరిశీలించారు. మరియు రాజకీయ నాయకులు మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, డా. విజయ చందర్ రెడ్డి తదితరులు ఓటింగ్ సరళిని సందర్శించిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు

**– మాజీమంత్రి ఎర్రబెల్లి**
**-నీళ్లు లేక పొలాలంత ఎండిపోతున్నాయ్**
**-అప్పుతెచ్చి నాటేపించ్చినం వేసిన బోర్లు కూడా సుక్కనీళ్లు పొస్తలేదు**

**దేవరుప్పుల, 27 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని పొట్టి గుట్ట తండా గ్రామం నుంచి అటుగా వెళ్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావుని ఆపిన స్థానిక రైతులు వాళ్ళు పడుతున్న గోసను ఆయనతో చెప్పుకున్నారు. కాలువల్లో నీళ్ల లేక అప్పు తెచ్చి నాటేపిస్తే చేతికి రాకుండానే పంటంత ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్ల్ల పడక, వేసిన బోర్లలో నీళ్ల రాక, పొలాలు ఎండిపోతున్నాయని, చేసేది ఏమీ లేక గొర్లకు, మేకలకు, ఆవులకు మేతగా మారిందని కాలువల్లో నీళ్ల రేపో మాపో వస్తుందేమో అనుకుంటే ఇప్పటి వరకు చుక్క నీళ్ల రాలేదని బిక్కుబిక్కుమంటూ రైతులంతా కాలువల వైపు ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రితో ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడును తెలుసుకున్న ఎర్రబెల్లి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నీళ్ల లేక పొలాలు అంత ఎండిపోతున్నాయి ఇప్పటివంకు నీళ్ల వదలలేదు రైతులంతా కన్నీళ్లు పెట్టుకుంటున్నరని రేపు మాపో నీళ్ల వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పాలకుర్తి నియోజకవర్గం లో ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి పడేవని అప్పుడు సంతోషంగా ఉన్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు అందరు కన్నీలు పెట్టుకుంటున్నారని అన్నారు. రైతు లెవ్వరు అధైర్య పడద్దని వచ్చేది మన ప్రభుత్వమేనని అందరు ధైర్యంగా ఉండాలని ఎర్రబెల్లి రైతులకు సూచించారు. 27



# జాతీయ లోక్ అదాలత్ వినియోగించుకోండి: ముల్కనూర్ ఎస్ఐ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ..కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి మార్గమని భీమదేవరపల్లి ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు. వచ్చేనెల 3 నుంచి 8 వరకు లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. క్రిమినల్, సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని ఎస్సై సాయిబాబు తెలిపారు. వివరాల కోసం ఎస్సై 8712685131, ఏ ఎస్ ఐ సంపత్ కుమార్,9666252417, హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి 9849550936, నాగేశ్వర్ రావు,9666916168, 778023275 రైటర్ 9440052228, కోర్టు డ్యూటీ ఆఫీసర్ 9666187800 లను సంప్రదించగలరని తెలిపారు. 39

# కోటగుళ్ళలో ఘనంగా మహాశివరాత్రి జాగరణ

**-ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ**



**గణపురం ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలీ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భం గా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా చిట్యాల సిఐ మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్ల ఆదేశానుసారం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 4 గంటల వరకు ఎలక్షన్ అధికారులు ప్రారంభించడం జరిగింది. మండలంలోని పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి జడ్.పి. హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఓటర్ అభ్యర్థులందరూ ఉదయం ఎనిమిది గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో పై అధికారుల ఆదేశానుసారం పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి పోలీసు వారి పర్యవేక్షణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎమ్మార్వో జగత్ సింగ్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషనర్ ఆదేశానుసారం కొనసాగించారు ఎటువంటి అల్లర్లు జరగకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగాయి పోలింగ్ కేంద్రాలకు కాజీపేట ఏసిపి మరియు ఆర్డీవో ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణలో సజావుగా సాగాయి ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో జగత్ సింగ్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రం 491 మరియు రెండవ పోలింగ్ 267 నెంబర్ పోలింగ్ కేంద్రాలలో అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పట్టభద్రులు ఓటర్లు మొత్తం 930 ఓట్లు ఉండగా 751 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రెండో బూతులు ఉపాధ్యాయులు 29 మంది ఉండగా 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికలు సజావుగా జరిగాయని స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో జగత్ సింగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జగత్ సింగ్ ఎస్సై ప్రవీణ్ కుమార్. ప్రబోసనల్ ఆఫీసర్ గోవర్ధన్. కానిస్టేబుల్ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు42

# ఏజెన్సీలో ప్రశాంతంగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

**-మావోయిస్టు కదలికలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా**



**వెంకటాపురం,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వెంకటాపురం సర్కిల్ పరిధిలో జిల్లా ఎస్పీ శబరిస్ ఆదేశాల మేరకు ఓ.ఎస్.డి శ్రీ మహేష్ బి గీత,ఏటూరునాగారం ఏ.ఎస్.పి శివం ఉపాధ్యాయ పర్యవేక్షణలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమారు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే ఉద్దేశంతో వెంకటాపురం, వాజేడు,పేరూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు ఏజెన్సీ గ్రామాల అటవీ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా భద్రత చర్యల దృశ్య వెంకటాపురం సర్కిల్ పోలీసులు మావోయిస్టు కదలికలపై ప్రత్యేక పరమైన నిఘా ఏర్పాట్లు చేసి డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం జరిగిందని తెలిపారు.

# భాజపా అభ్యర్థి సరోత్తమ్ రెడ్డికి ఓటు వేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు

**- భాజపా రాష్ట్ర ప్రధన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**




**పాలకుర్తి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాలలో ని ఉపాధ్యాయులు భాజపా అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ఓటు వేసి గెలుపుకు సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమధర్ రెడ్డి తెలిపారు. గురువారం భాజపా మండల అధ్యక్షుడు మారం రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ - వరంగల్- ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడ అడిగిన ఉపాధ్యాయులు సరోత్తమ రెడ్డికి ఓటు వేశారుని భారతీయ జనతా పార్టీ గెలుపు తధ్యమని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి రావడం తథ్యంని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,ఎమ్మెల్సీ నియోజకవర్గ ప్రభారి శివరాజ్ యాదవ్,నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్,జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగని శ్రీకాంత్,దుంపల సంపత్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర,పట్టణ అధ్యక్షులు సంతోష్,మండల ఉపాధ్యక్షులు రాజు,మండల కార్యదర్శి రాజు, యువమోర్చ జిల్లా నాయకులు పూజారి మహేష్,బూత్ అధ్యక్షులు బెల్లి సతీష్,ముకుందం,సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. 33

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన



**_కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య**

**పాలకుర్తి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య గురువారం మండల కేంద్రంలోని ఎస్.సి కాలనీకి చెందిన యాటల ఆగయ్య అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబన్ని పరమార్శించి సానుభూతి సంతాపం తెలిపి ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు యాటాల సోమ నర్సయ్య, ఐలయ్య, కోడళ్ళు, వెంకటమ్మ, పద్మ, మనవాళ్ళు సోమన్న, పవన్, మహేష్, ప్రేమ్ జీత్, గాయాల సమ్మయ్య, బహుజన కులాల ఐక్య వేదిక నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, దౌపాటి రవి, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, , రెహమాన్, ఎడవెల్లి కుమార్ , గాదెపాక మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.




**రాయపర్తి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన జక్కుల గణేష్ తాత జక్కుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబాన్ని రేపటి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నయ్య పైనీడు సీడ్ ఆర్గనైజర్ ఈదులకంటి మహిపాల్ రెడ్డి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరుపాటి రాజేందర్ రెడ్డి,సంది మహేందర్ రెడ్డి, బైరి రమేష్, దుండి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**చిట్యాల ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**
,మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పెద్ది కిట్టయ్య పెద్ద కుమారుడు పెద్ది సతీష్ కొంతకాలంగా మద్దానికి బానిస అయ్యి భార్యతో గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో అతని భార్య అయినా పెద్ది లక్ష్మి నెల రోజుల నుంచి పుట్టింటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో గురువారం రోజు అధికంగా మద్యం సేవించి ఇంట్లోనే పైకప్పు రేకుకు సపోర్ట్ గా వేసిన ఇనుప వైపుకు ప్లాస్టిక్ తాడుతో ఉరివేసుకొని చనిపోయాడు. తన కుమారుడైనపెద్ది సతీష్ మద్యానికి బానిస అయ్యి భార్య కాపురానికి రావట్లేదని మనస్థాపంతో ఉరి వేసుకుని చనిపోయాడని తన తండ్రి పెద్ది కిట్టయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రవణ్ కుమార్ తెలిపారు31

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన అమెరికా కౌన్సిల్ జనరల్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని గురువారం అమెరికా కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ సందర్శించారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయం విశిష్టత శిల్పకళా సంపద గురించి రామప్ప గైడ్స్ విజయ్ కుమార్ వివరించారు. ఆమె మాట్లాడుతూ..రామప్ప దేవాలయ శిల్పకళా సంపద అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ములుగు ఆర్డీఓ వెంకటేష్,ఉమ్మడి వరంగల్ జిల్లా టూరిజం అధికారి శివాజీ,వెంకటాపూర్ ఆర్ఐ విజేందర్,వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్, లోకేష్,చిరంజీవి,శరత్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు




**దేవరుప్పుల, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి) :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. దేవరుప్పుల హైలీ కేంద్రంలో ఉపాధ్యా య, విద్యావంతుల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పాలకుర్తి నియోజక వర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సీఐ మహేందర్ రెడ్డి తో కలిసి స్వయంగా జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి పోలి ంగ్ కేంద్రం వద్ద పోలీసు సిబ్బంది పటిష్ఠమైన బందోబస్తు ను పరిశీలించారు. 29

## రేషన్ డీలర్ల తూకపు యంత్రాలు పరిశీలన జిల్లా తూనికల కొలతల అధికారి శ్రీనివాస్



**పాలకుర్తి ,ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యంను తూకంలో నష్టం రాకుం డా ఉండాలని మండలంలోని రేషన్ షాపులలో ప్రజలకు బియ్యం అందిస్తున్న తూకపు యంత్రా లను గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద జిల్లా తూనికల కొలతల అధికారి వి శ్రీనివాస్ పరిశీలించి స్టాంపింగ్ లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

- మావోయిస్టుల కదలికలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ




**వాజేడు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ల సందర్భంగా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అలాగే ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ములుగు జిల్లా ఓఎస్డి మహేష్ గీతే, ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ పర్యవేక్షణలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే ఉద్దేశ్యంతో వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ఏజెన్సీ గ్రామాలలో, అటవీ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త భద్రతా చర్యల దృష్ట్యా మండలంలో మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డ్రోన్ ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. అలాగే ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు 33 మంది ఉండగా గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రంలో 31 మంది ఓటు హక్కును వినియోగించుకోన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన టీచర్ ను వాలంటీర్ లు వీల్ చైర్ లో పోలింగ్ బూత్ లోకి తీసుకెళ్లారు. ఎన్నికల పోలింగ్ శాతం సాయంత్రం నాలుగు గంటల వరకు 93.94 శాతం జరిగిందని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను భారీ బందోబస్తు మధ్య తరలించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్, పేరూరు ఎస్ఐ కృష్ణప్రసాద్, ఆర్ఐ కుమారస్వామి, రెవిన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు కిరాణా వ్యాపారి మృతి

- దైవ దర్శనం కోసం వెళ్లి వస్తుండగా ఘటన





**మంగపేట,ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లాలోని తాడ్వాయి – పస్రా మధ్య అటవీ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం షాపు యజమాని బొల్లా ప్రసాద్(45) సంఘటన స్థలంలోనే మృతిచెందగా కారులో ఉన్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం వ్యాపారి బొల్లా ప్రసాద్ తన స్నేహితులతో కలిసి బుధవారం రాత్రి 9 గంటలకు ములుగు జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రామప్ప ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో తాడ్వాయి సమీపంలో ఎదురుగా వస్తున్న ఇసుక లారీని తప్పించబోయి కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ ఘటనాస్థలంలో అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న సిద్దంశెట్టి శ్రీనివాస్,రామ సుబ్బశర్మ,వెంకటేష్ లకు గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న తాడ్వాయి పోలీసులు ప్రసాద్ మృతదేహాన్ని గాయపడ్డ సిద్దంశెట్టి శ్రీనివాస్,రామ సుబ్బశర్మ,వెంకటేష్ లను 108 వాహనం ద్వారా ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య,ఒక కుమారుడు ఉన్నారు. పండగ రోజు జరిగిన విషాదంతో వ్యాపారి బొల్లా ప్రసాద్ కుటుంబంతో పాటు మంగపేట వర్తక సంఘం సభ్యులలో విషాదం నెలకొంది. బొల్లా ప్రసాద్ మృతికి సంతాపంగా మండలకేంద్రంలోని షాపులను గురువారం వర్తక సంఘ సభ్యులు స్వచ్ఛందంగా మూసివేశారు.

# స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

- అంతరాష్ట్ర యువజన సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.




**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 27, ( ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని హరిత హోటల్ లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ–కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి యువతను పంపించి ఆ రాష్ట్ర భాషా , సం స్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం భిన్నత్వం లో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను, అదేవిధంగా స్థానిక చారిత్రక, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్కృతి సంప్రదాయాలను గురించి ఇక్కడ యువత తెలుసుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఎన్నో యువజన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఇలాంటి కార్యక్రమాలతో పాటు ఇంతకుముందు రోడ్డు భద్రత, విపత్తుల నిర్వహణ, తదితర ప్రాధాన్యత అంశాలపై యువజనుల కోసం విరివిగా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు యువత సమాజ సేవ చేసేందుకు వారిని ప్రోత్సహించేలా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ద్వారా సమాజానికి విస్తృతమైన సేవలు అందాలన్నారు. తాను కూడా కేరళ రాష్ట్రాన్ని పలుమార్లు సందర్శించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడి పట్టణ, గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. కేరళ యువత సాంప్రదాయ దుస్తులను ధరించి ఆ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కనిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సుసంపన్నమైన సంస్కృతి సంప్రదాయాలను ఈ సందర్భంగా తెలుసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు (ఫిబ్రవరి 27 నుండి మార్చి 3 వరకూ) పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలుసుకుంటారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేరళ యువతకు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్ కుమార్, ఇతర అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, కేరళకు చెందిన 27 మంది యువతి యువకులు పాల్గొన్నారు.



# అనుమతిలేని ఎడ్ల పందాలను పట్టుకున్నఎల్కతుర్తి పోలీసులు



- నిందితుల వద్ద నుండి 24000 నగదు 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఎదురుంగా వస్తున్న ఆటోని ఢీ కొట్టిన ఎడ్ల బండి
- ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు
- నిందితుల పైన కేసు నమోదు చేసిన పోలీసులు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో పోలీసులు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తేది 26.02.2025 రోజున ఉదయం అందాజ 6 గంటలకు ఎల్కతుర్తి గ్రామ శివారు లో కొంతమంది ఎలాంటి పర్మిషన్ లేకుండా ఎడ్ల బండ్ల పందెంలు పెట్టుకొని ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ రోడ్డు వైపు రోడ్ల పై వెళు తున్న క్రమంలో ఐత సంపత్ రాజయ్య,వృత్తి : ఆటో డ్రైవర్ ఎల్కతుర్తి గారి ఆటో సత్య సాయి గార్డెన్ దగ్గరలోని పెట్రోల్ బంక్ లో నుండి పెట్రోల్ పోసుకొని బయటకి వస్తున్న క్రమంలో ఎడ్ల పందెంలోని ఒక ఎడ్ల బండి నడుపుచున్న వ్యక్తి అయిన ఎలబోయిన రమేష్ రాజయ్య దండేపల్లి, అను అతను తన ఎడ్ల బండి నీ అతివేగంగా అజాగ్రత్త గా నడుపుతూ ముందు నుండి వచ్చి ఐత సంపత్ ఆటో కి తగిలించగా ఆటో అద్దం పగిలి ఆటో డ్యామేజ్ అయినది. అసలు విషయం తెలుసుకొనగ వివిధ గ్రామాలకు చెందిన 12 మంది వ్యక్తులు వారి వారి ఎద్దులతో ఎడ్ల బండ్లు కట్టి ఎడ్ల బండ్ల తో ఫోటిలు నిర్వహించారని తెలిసినది . ఇందులో పాల్గొన్న వారి పేర్లు తెలుసుకొనగా 1). బెల్లి శ్రీధర్ రాజయ్య,గ్రామం కందుగుల 2). మేడిపల్లి ఎల్ల స్వామి లింగయ్య గ్రామం కందుగుల,3. ముస్కే మహేష్ ఐలయ్య గ్రామం కందుగుల4). బావు బిక్షపతి, మొండయ్య గ్రామం కందుల5). సంఘం సతీష్ మొగిలి గ్రామం కందుగుల 6) ఎలబోయిన రాజు బొంద్యాలు, దండేపల్లి 7). పోతిరెడ్డి అరుణ్ శ్రీను దండేపల్లి 8). గొర్రె ఎర్రయ్య రామయ్య గ్రామం వీర నారాయణపూర్ 9) గ్యారంపల్లి పవన్ వేణు దేవనూరు 10). నా రెడ్డి వంశీ ప్రతాప్ రెడ్డి, గ్రామం శంభునిపల్లి 11). చేపూరి కుమార్ ప్రభాకర్ గ్రామ ముల్కనూరు ల పై మొత్తం 12 మంది కలిసి ఎడ్ల బండ్ల పందాలు నిర్వహించి రోడ్డు పై అజాగ్రత్తగా వస్తూ నా యొక్క ఆటో కి ఢీకొట్టి ఆటోని డామేజ్ చేసినారు అని ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం రోజున కేసు నమోదు చేసి 24000 రూపాయలను 12 సెల్ ఫోన్ లను వీరి వద్దనుండి స్వాధీనపరచు కొన్నారు.

# భర్తను చంపేందుకు యత్నించిన భార్య అరెస్టు

- సహకరించిన ప్రియుడు, అతని స్నేహితుడుని అరెస్టు చేసిన పోలీసులు
- అక్రమ సంబంధమే హత్యాయత్నానికి కారణం , - వివరాలు వెల్లడించిన ఎసిపి నందిరాం నాయక్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తనే ప్రియుడుతో కలిసి చంపాలని పథకం వేసిన భార్య, సహకరించిన ప్రియుడు మరియు అతని స్నేహితుడుని మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 20వ తేదీన రాత్రి భట్టుపల్లి రోడ్డు ఎస్ ఆర్ కళాశాల సమీపంలో డాక్టర్ సుమంత్ రెడ్డి కారులో ప్రయాణం చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దాడికి గురై అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమంత్ రెడ్డి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో హత్యయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు కేసును సీరియస్ గా తీసుకోని అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేసి ఇట్టి కేసులోని నిందితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేయడం జరిగినది. కేసు యొక్క వివరాలు ఎసిపి నందిరాం నాయక్ మిల్స్ కాలని సీఐ వెంకటరత్నంతో కలిసి వెల్లడించారు. వరంగల్ హంటర్ రోడ్ ప్రాంతానికి చెందిన డాక్టర్ సుమంత్ రెడ్డి కి ఫ్లోర మరియాకు 2016 సం.లో ప్రేమ వివాహం జరిగినది. తర్వాత 2018 సం.లో సంగారెడ్డి లో సుమంత్ రెడ్డి బంధువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడం కోసం అతని భార్య ఫ్లోరా మరియా మరియు డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డికి మకాం మార్చారు. అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తుండగా, తన భార్య ఫ్లోరా మరియా స్కూల్లో టీచర్ గా పనిచేస్తుండేది. ఈ క్రమంలో ఫ్లోరా బరువు తగ్గడానికి సంగారెడ్డి లో ఓ జిమ్ సెంటర్ కి వెళు తుండేది. అట్టి జిమ్ సెంటర్లో కోచ్ గా పని చేస్తున్న ఏరోల్ల సామ్యూల్ అనే అతను పరిచయమై వారిద్దరి మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ విషయం సుమంత్ రెడ్డికి తెలవగా భార్యాభర్తలకు గొడవలు జరిగాయి. దీంతో సుమంత్ అక్కడి నుండి తన ఫ్యామిలీని వరంగల్ కి షిఫ్ట్ చేసినాడు. తరువాత 2019 సం.లో సదరు ఫ్లోరా మరియా ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగం పొంది ప్రస్తుతం వరంగల్ లోని రంగశాయిపేట డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తుంది. డాక్టర్ సుమంత్ రెడ్డి నగరంలోని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికి వస్తుండేవాడు. సదరు ఫ్లోరా మరియా మాత్రం సంగారెడ్డిలో పరిచయమై వివాహేతర సంబంధం పెట్టుకున్న సామ్యూల్ తో తరచుగా ఫోన్లు, వీడియో కాల్స్ మాట్లాడడం భర్త లేని సమయంలో ప్రియుడిని ఇంటికి పిలిపించుకొని సంబంధాన్ని కొనసాగిస్తూ ఉండేది. విషయం తెలిసిన భర్త ఆమెను మందలించేవారు. ఇట్టి విషయంలో వారిద్దరికీ తరుచుగా గొడవలు జరుగుతుండేవి. దానితో సదరు ఫ్లోరా మరియా మరియు సామ్యూల్ లు డాక్టర్ సుమంత్ రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. తరువాత శామ్యూల్ ఇట్టి విషయాన్ని తన స్నేహితుడైన హెడ్ కానిస్టేబుల్ (ఏఆర్) రాజ్ కుమార్ కి ఇట్టి విషయం చెప్పి నీవు డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యకి సహకరిస్తే నీకు సంగారెడ్డిలో ఇంటిని నిర్మిస్తానని చెప్పగా దానికి హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు. తరువాత సుమారు 15 రోజుల క్రితం 1లక్ష రూపాయలు ఫ్లోరా మరియా, సామ్యూల్ కి ట్రాన్స్ఫర్ చెయ్యగా అందులో నుండి ఖర్చులకు 50 వేల రూపాయలు శామ్యూల్ తీసుకోని మిగిలిన 50 వేల రూపాయలు హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ కు ఇచ్చినాడు. ఈ నెల 20న మధ్యాహ్నం సంగారెడ్డిలో ఒక సుత్తె కొనుగోలు చేసి తన రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ పై బయలుదేరి కాజీపేటకు వచ్చి ముందుగా వారు అనుకున్న ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని సీసీ కెమెరాలు మరియు జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకొని, రెక్కీ చేసుకున్నారు. వాళ్లు అనుకున్న పథకం ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డి రాత్రి తన క్లినిక్ ముగించుకొని కారులో భట్టుపల్లి రోడ్డు నుండి రంగశాయిపేట వెళ్తున్న క్రమంలో తన వెనుక ఫాలో అయ్యి భట్టుపల్లి శివారులో ఎస్ ఆర్ స్కూల్ దాటిన తరువాత ఉన్న చిన్న బ్రిడ్జి వద్ద డాక్టర్ తన కారు వేగాన్ని తగ్గించగా అట్టి చీకటి ప్రదేశంలో అదే అదునుగా భావించిన సామ్యూల్ తనతో తెచ్చుకున్న సుత్తితో కారు వెనుక ఇండికేటర్ ను కొట్టగా అట్టి శబ్దానికి సుమంత్ రెడ్డి తన కారును పక్కకు ఆపి ఇండికేటర్ వద్దకు వచ్చి చూస్తుండగా సామ్యూల్ మరియు రాజ్ కుమార్ లు డాక్టర్ సుమంత్ రెడ్డి ని విచక్షణారహితంగా తలపై కొట్టి గాయపర్చారు. అతడు చనిపోయాడు అని భావించి అక్కడి నుండి వాళ్ళిద్దరు పారిపోయారు. ఇట్టి కేసును వరంగల్ ఎసిపి నందిరామ్ నాయక్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సిఐ వెంకట్రత్నం, టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్, మిల్స్ కాలనీ ఎస్సై సురేష్, కానిస్టేబుల్ లు బావ్ సింగ్, చంద్రశేఖర్, వెంకన్న, రాజు మరియు జెలెందర్, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎండి గౌస్ మరియు టెక్నికల్ గా సహకరించిన ఏఏఓ సల్మాన్ మరియు ఐటీ కోర్ టీం కానిస్టేబుల్ నగేష్ నిందితుల కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈ కేసులోని నిందితులైన ఏ1 ఏర్రోల్ల సామ్యూల్, ఏ2 గాదే ఫ్లోరా మరియా మరియు మంచుకురి రాజ్ కుమార్ (ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్) పట్టుకొని గురువారం రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇట్టి కేసులో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, ఎసిపి నందిరామ్ నాయక్ అభినందించడం జరిగినది.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్



**చిట్యాల ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు తహసిల్దార్ నల్లబెల్లి హేమా తెలిపారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 63లో 44 మంది ఉపాధ్యాయులకు గాను 41 మంది ఉపాధ్యా యులు తమ ఓటు హక్కును వినియోగించినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ సరళిని భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్ ఆర్డిఓ రవి డిఎస్పీ సంపత్ కుమార్ పరిశీలిం చారు. పోలింగ్ పూర్తి అయిన అనంతరం పోలింగ్ బూత్ కు సీజ్ చేసి వాహనంలో జిల్లా కేంద్రానికి తరలించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ల రాజు పంచాయతి కార్యదర్శి రవికుమార్ సిబ్బంది పాల్గొ న్నారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం






**పర్వతగిరి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం రోజు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి పర్వతగిరి మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 38 ని పర్వతగిరి సీఐ రాజగోపాల్ సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. అనంతరం ఓటింగ్ సరళిని పరిశీలించారు. మండలంలో పురుషులు 31 స్త్రీలు 08 మొత్తం 39 ఓట్లకు గాను 38 ఓట్లు పోలైనట్టు ఎన్నికల అధికారి వెల్లడించారు.


## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):.** ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలుకతుర్తి సీఐ పులి రమేష్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం నిర్వహించిన ఎన్నికలలో భాగంగా మొత్తం 53మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 45 మంది తమ ఓటు హక్కును. వినియోగించుకున్నారు. అందులో38 మంది పురుష ఉపాధ్యాయులు, 07 మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 84శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్టభద్రులు మొత్తం 1364 ఓటర్లు ఉండగాపోలైన ఓట్లు 967 ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 606 మంది, 361 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకు న్నట్లు 71 శాతం ఓట్లు నమోదు అయినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్నికల జోనల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారిని పద్మ , నోడల్ ఆఫీసర్ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్,సీఐ రమేష్ ,ఎస్సైలు సాయిబాబు ,దివ్య , పోలీస్ సిబ్బంది,పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్





**చిట్యాలఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు తహసిల్దార్ నల్లబెల్లి హేమా తెలిపారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 63లో 44 మంది ఉపాధ్యాయులకు గాను 41 మంది ఉపాధ్యా యులు తమ ఓటు హక్కును వినియోగించినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ సరళిని భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్ ఆర్డిఓ రవి డిఎస్పీ సంపత్ కుమార్ పరిశీలిం చారు. పోలింగ్ పూర్తి అయిన అనంతరం పోలింగ్ బూత్ కు సీజ్ చేసి వాహనంలో జిల్లా కేంద్రానికి తరలించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ల రాజు పంచాయతి కార్యదర్శి రవికుమార్ సిబ్బంది పాల్గొ న్నారు.

# నేటి నుండి వరంగల్ నిట్ నందు "స్ప్రింగ్ స్ప్రీ 2025"



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవం 'స్ప్రింగ్ స్ప్రీ 2025' కార్యక్రమాన్ని ఫిబ్రవరి 28 నుండి మార్చి 2, 2025 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి ప్రెస్ కు వివరాలు వెల్లడించారు. 1978లో ఆవిర్భవించిన స్ప్రింగ్ స్ప్రీ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇది వినోదం, మేధోపరమైన స్ఫూర్తిని కలిగించే కార్యక్రమాలు, అద్భుతమైన ప్రో షోలు కలయికగా జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని అందిస్తుంది. స్ప్రింగ్ స్ప్రీ కళ, సాహిత్యం, నాటకం, నృత్యం, సంగీతం, క్విజ్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, ఫ్యాషన్ షోలు, రాక్ మ్యూజిక్ పోటీలు, మోడల్ యునైటెడ్ నేషన్స్, మినిట్ మేడ్ వంటి విభిన్న రంగాల్లో ఆసక్తికరమైన కార్యక్రమాలను ప్రదర్శిస్తుంది. విద్యార్థులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు గొప్ప వేదికను అందించడంతో పాటు కొత్త కళా ప్రదర్శనలను ప్రోత్సహిస్తుంది. ప్రో షోలుస్ప్రింగ్ స్ప్రీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అంశాల్లో ఒకటి ప్రో షోలు. ఇందులో ప్రముఖ కళాకారులు ప్రదర్శనలు ఇస్తారు. పాల్గొనే విద్యార్థులతో పాటు వరంగల్ నలుమూలల నుండి ప్రజలను ఆకర్షిస్తుంది.

**ఫిబ్రవరి 28 (మొదటి రోజు):**

గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్, పద్మశ్రీ డా. కె. బ్రహ్మానందం గారు ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించనున్నారు.

**మార్చి 1 (రెండవ రోజు):**

భారతీయ రాక్ బ్యాండ్ 'వార్టెక్స్' వారి విభిన్నమైన ఫ్యూజన్ మ్యూజిక్‌తో ప్రేక్షకులను అలరించనుంది. అలాగే, రెండు సినిమా బృందాలు విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి చర్చలో పాల్గొంటాయి.

**మార్చి 2 (మూడవ రోజు)**

ప్రముఖ గాయకుడు అమిత్ త్రివేది గారు తన సంగీత ప్రదర్శనతో సందడి చేయనున్నారు. ప్రధాన కార్యక్రమాలు.. నృత్య పోటీలు, సోలో మరియు గ్రూప్ డాన్స్, సంగీత పోటీలు.. కవర్ సాంగ్స్, రాక్ బ్యాండ్ పోటీలు, ఫ్యాషన్ షో.. అల్లూర్ డ్రామా నాటకం నుక్కడ్ నాటక్, కాస్ప్లే పోటీలు.. వివిధ పాత్రల అవతారాలలో పోటీదారులు,ఫిల్మ్ మేకింగ్ పోటీలు, గేమింగ్ పోటీలు, హిస్పాల్ క్విజ్, స్ట్రీట్ బ్యాటిల్, సైలెంట్ డీజే, సాహిత్య చర్చలు: చిత్రాలు మరియు సంగీతంపై వాదోపవాదాలు, ప్రత్యేక ఆకర్షణలు.. బైక్ స్టంట్స్, మేజిక్ షో, క్యాంపస్ మొత్తం వినోదకరమైన, మస్తీతో కూడిన కార్యకలాపాలు చేపట్టనున్నారు. స్ప్రింగ్ స్ప్రీ 2025 విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు, సృజనాత్మకతను వెలికితీసేందుకు, మరియు వారికి గొప్ప జ్ఞాపకాలను అందించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నట్టు డైరెక్టర్ తెలిపారు.